# Inaugural I2U2 Business Forum convened to accelerate joint investment in key sectors

February 22, 2023

---

# కీలక రంగాల్లో సంయుక్త పెట్టుబడులను వేగవంతం చేసేందుకు తొలి ఐ2యూ2 బిజినెస్ ఫోరం నిర్వహణ

**ఫిబ్రవరి 22, 2023**

**ఐ2యూ2 బిజినెస్ ఫోరం తొలి సదస్సు 2023 ఫిబ్రవరి 22న యుఏఈలోని అబుధాబిలో నిర్వహించబడింది. నాలుగు దేశాల్లోని వ్యాపార వర్గాల మధ్య సహకారాన్ని పెంపొందించుకునే అవకాశాలపై చర్చించేందుకు భారత్, ఇజ్రాయెల్, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్, మరియు యునైటెడ్ స్టేట్స్ (ఐ2యూ2)కి చెందిన సీనియర్ ప్రైవేట్, ప్రభుత్వ రంగ ప్రతినిధులు ఇందులో పాల్గొన్నారు. 2022 జూలైలో జరిగిన ఐ2యూ2 నేతల సదస్సు సందర్భంగా ఐ2యూ2 గ్రూప్‌ను అధికారికంగా ఆవిష్కరించిన తర్వాత ఈ తరహా కార్యక్రమం జరగడం ఇదే ప్రథమం.**

**ఐ2యూ2 కూటమిలో భారత్, ఇజ్రాయెల్, యూఏఈ, మరియు యూఎస్ (అమెరికా) ఉన్నాయి. సభ్య దేశాల్లో ఆహార భద్రత, నీరు, ఇంధనం, అంతరిక్షం, రవాణా, ఆరోగ్యం, సాంకేతికతతో సహా వివిధ రంగాల్లో ఆర్థికపరమైన సహకారంతో నిర్దిష్ట ఫలితాలను సాధించే లక్ష్యంతో ఇది ఏర్పాటైంది. మౌలిక సదుపాయాలను ఆధునీకరించడం, పరిశ్రమల నుంచి ఉద్గారాలను తగ్గించడం, ప్రజారోగ్యాన్ని మెరుగుపర్చడం, హరిత సాంకేతికతలను అభివృద్ధి చేయడాన్ని ప్రోత్సహించడం వంటి లక్ష్యాల సాధన కోసం ప్రైవేట్ రంగ పెట్టుబడులు, అనుభవాన్ని సమీకరించడం దీని లక్ష్యం.**

**యూఏఈ మినిస్టర్ ఆఫ్ స్టేట్ గౌరవనీయ అహ్మద్ అల్ సయేఘ్;అమెరికా అండర్ సెక్రటరీ ఆఫ్ స్టేట్ గౌరవనీయ జోస్ డబ్ల్యూ ఫెర్నాండెజ్; భారత విదేశీ వ్యవహారాల శాఖ కార్యదర్శి (ఆర్థిక సంబంధాలు) గౌరవనీయ దమ్ము రవి; ఇజ్రాయెల్ విదేశీ వ్యవహారాల శాఖ డైరెక్టర్ జనరల్ గౌరవనీయ రోనెన్ లెవి; అమెరికా అధ్యక్షుడికి డిప్యూటీ అసిస్టెంట్ మరియు మధ్యప్రాచ్యం, ఉత్తర ఆఫ్రికాకు సంబంధించి వైట్ హౌస్ సమన్వయకర్త గౌరవనీయ బ్రెట్ మెక్‌గర్క్ ప్రారంభోపన్యాసాలతో ఐ2యూ2 బిజినెస్ ఫోరం ఆరంభమైంది.**

ఐ2యూ2 ఫ్రేమ్‌వర్క్ కింద ఆర్థిక సహకారాన్ని పెంపొందించుకునేందుకు తాము కట్టుబడి ఉన్నామని నేతలు తమ ప్రసంగాల్లో పునరుద్ఘాటించారు. భవిష్యత్తులో భాగస్వామ్యాలను ఏర్పాటు చేసుకోవడంలో ప్రత్యక్షంగా పాలుపంచుకోవడంపై ఐ2యూ2 దేశాల విధాన నిర్ణేతలు మరియు ప్రైవేట్ రంగ వర్గాలు ఆసక్తిగా ఉండటం ప్రాధాన్యతాంశమని వారు పేర్కొన్నారు.

ఐ2యూ2 భాగస్వామ్యానికి భారత్ కట్టుబడి ఉందని కార్యదర్శి (ఆర్థిక సంబంధాల విభాగం) పునరుద్ఘాటించారు. భారత్‌లోని హర్యానా గురుగ్రామ్‌లో ఐ2యూ2 ఇన్నోవేషన్ సెంటర్‌ను ఏర్పాటు చేయడం సహా ఐ2యూ2 చర్యల్లో వాస్తవిక పురోగతిని సాధించేందుకు అన్ని వర్గాలు కలిసి పని చేయాలని ఆయన కోరారు. పర్యావరణానికి అనుకూలమైన జీవన విధానం (లైఫ్ –LiFE)కి సంబంధించి ప్రధాని శ్రీ నరేంద్ర మోదీ పిలుపునిచ్చిన నేపథ్యంలో దానికి అనుగుణంగా సుస్థిరమైన మరియు పర్యావరణ అనుకూల జీవన విధానాలను పాటించే దిశగా ఐ2యూ2 భాగస్వాములు కలిసి పనిచేయాలని విజ్ఞప్తి చేశారు.

ఆ తర్వాత, అగ్రికల్చర్ ఇన్నోవేషన్ మిషన్ ఫర్ క్లైమేట్‌లో రిపబ్లిక్ ఆఫ్ ఇండియా కూడా చేరడాన్ని స్వాగతిస్తూ అధికారికంగా సంతకాల కార్యక్రమ నిర్వహణ జరిగింది. సీవోపీ26 సందర్భంగా యూఏఈ మరియు యునైటెడ్ స్టేట్స్ దీన్ని సంయుక్తంగా ఆవిష్కరించాయి. ఇందులో 140 పైచిలుకు ప్రభుత్వ, ప్రభుత్వయేతర సంస్థలతో పాటు ఇజ్రాయెల్ కూడా భాగస్వామిగా ఉంది. వ్యవసాయానికి సంబంధించిన వాతావరణ మార్పుల నియంత్రణకు మరియు ఆహార వ్యవస్థల్లో నవకల్పనల ఆవిష్కరణకు మరింతగా సహకరించుకునేందుకు ఇది తొలిమెట్టు కాగలదని అధికారులు అభిప్రాయపడ్డారు.

భారతదేశవ్యాప్తంగా సమీకృత వ్యవసాయ సదుపాయాలను ఏర్పాటు చేసేందుకు 2 బిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టే అవకాశాలతో పాటు భారత్‌లోని గుజరాత్‌లో 300 మెగావాట్ పవన, సౌర హైబ్రిడ్ విద్యుత్ ప్లాంటును అభివృద్ధి చేయడం వంటి రెండు కీలక అంశాలపై ప్రెజంటేషన్లతో ఉదయం సెషన్ ముగిసింది. ఐ2యూ2 కింద ప్రస్తుతం ఈ రెండు భారీ ప్రాజెక్టులు పరిశీలనలో ఉన్నాయి.

ఆ తర్వాత ఆహార భద్రత, ఇంధనం, నీరు, అంతరిక్షం, రవాణా, ఆరోగ్యం మరియు సాంకేతిక రంగాలకు సంబంధించి నిర్వహించిన ఏడు సెషన్లలో కంపెనీలు, ప్రైవేట్ రంగ ప్రతినిధులు పాల్గొన్నారు. తమ అభిప్రాయాలను పంచుకోవడంతో పాటు భాగస్వామ్యాలు కుదుర్చుకునే అవకాశాలపై చర్చించారు.

**ఐ2యూ2 కీలక ఆర్థిక, సాంకేతిక క్షేత్రాల్లో వాస్తవిక సంయుక్త వ్యాపార వెంచర్ల ఏర్పాటు చేయడానికి, నిర్వహించేందుకు భారత్, ఇజ్రాయెల్, యూఏఈ మరియు యూఎస్‌ల ప్రైవేట్ మరియు పబ్లిక్ సంస్థలకు స్థిరమైన వేదికగా మారాలన్నది ఐ2యూ2 బిజినెస్ ఫోరం లక్ష్యం.**

**న్యూఢిల్లీ**

**ఫిబ్రవరి 22, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA’s website and may be referred to as the official press release.